# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంపుటి : 3 సంచిక : 46 బుధవారం 11 డిసెంబర్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
• జిల్లా బ్యూరో చీఫ్‌లు
• జిల్లా స్టాఫ్ రిపోర్టలు
• నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
• మండల రిపోర్టర్లు కావలెను


# ఆ ఆరుగురి ఎవరు?

- అడగడుగునా అడ్డుపడుతున్న నల్గొండ నేతలు
- మంత్రివర్గ విస్తరణ అంశం రోజు రోజుకు పెండింగ్‌లో పడుతోంది
- డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు
- పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు
- డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు. పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు



నల్గొండ/హైదరాబాద్

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అంశం రోజు రోజుకు పెండింగ్‌లో పడుతోంది. డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు. పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు. తెలంగాణ మంత్రివర్గంలో ప్రస్తుతం సీఎంతో పాటు 11 మంది మంత్రులు ఉన్నారు. క్యాబినేట్‌లోకి ఇంకా ఆరుగురిని తీసుకునే అవకాశం ఉంది. ఈ ఆరుగురి ఎంపిక విషయంలో రాష్ట్ర ముఖ్యనేతలు ఇప్పటికే పలుమార్లు ఢిల్లీ పెద్దలతో చర్చలు చేశారు. కానీ సమీకరణాలు కుదరకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. - మిగతా3లో



## భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం

### సీఎం రేవంత్ ఎమోషనల్ ట్వీట్

హైదరాబాద్

రాష్ట్ర సచివాలయంలో సోమవారం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఎమోషనల్ ట్వీట్ చేశారు. 'భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం' అంటూ సీఎం చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.

"భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం. నాలుగు కోట్ల బిడ్డలం... తీర్చుకున్న రుణం. తల్లీ తెలంగాణమా... నిలువెత్తు నీ రూపం... సదా మాకు స్ఫూర్తిదాయకం" అని సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. దీనికి నిన్నటి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో తీసిన వీడియోను ఆయన జోడించారు.



ఇది ప్రజా పాలన కాదు..

## ప్రజా పీడిత పాలన

- చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో.. తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటే: కేటీఆర్
- రైతులను చెరబట్టారు.. పేదల ఇండ్లు కూలగొట్టారు
- రైతుబంధు ఎత్తేశారు.. రైతుభీమాకు పాతరేశారు

## తెలంగాణలో ఐదు రోజులపాటు రాష్ట్రపతి పర్యటన

- ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస
- రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్

ఈ నెల 17వ తేది నుండి ఐదు రోజులపాటు తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని సీఎస్ తెలిపారు.రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, తగు రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. - మిగతా3లో





## ఉత్తరాదిపై చలి పంజా

- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ
- పలుచోట్ల దట్టమైన పొగమంచు
- గరిష్ఠంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్ఠంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు



'ప్రజావాణి' కార్యక్రమాన్ని

## కొనసాగిస్తాం

- భట్టివిక్రమార్క స్పష్టీకరణ
- ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నాయని వెల్లడి
- ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది తమ లక్ష్యమన్న భట్టివిక్రమార్క
- ప్రజల కోసమే ఉన్నామనే భావన అధికారులు కల్పించాలని సూచన

హైదరాబాద్

ప్రజావాణిపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది, ప్రజల అవసరాలు తీర్చాలనేది - మిగతా3లో

ఇక ఇంటి నుంచి

# పౌరసేవలు

- అందుబాటులోకి సరికొత్త మొబైల్ యాప్
- తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు
- ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది
- ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు
- మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది.

మీ సేవ
సులభంగా, వేగంగా

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది. పౌరసేవలను మరింత సులభతరం చేయనుంది. సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి తేనుంది. దీని ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. ఈ యాప్‌తో ఇంటి వద్దే పౌర సేవలు అందనున్నాయి. తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను - మిగతా3లో



## కేబినేట్ భేటి ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

- రానున్న సాధారణ ఎన్నికలు.. జమిలిగానే జరపాలని ప్రధాని మోదీ వ్యూహాత్మంగా అడుగులు
- తదుపరి ఎన్నికలపై ఇప్పటికే ప్రధాని మోదీ కార్యచరణ ప్రారంభించారని ఎన్డీఏలోని కీలక భాగస్వామి, టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం
- ఒకే దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించిన ముసాయిదా బిల్లును కేంద్ర న్యాయ శాఖ రూపకల్పన చేసే పనిలో నిమగ్నం
- ఇక 2027లో దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా మోదీ సర్కార్ పావులు



## రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

- పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి.. 71 మంది ఎంపీల సంతకాలతో నోటీసు
- పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపణ
- తీర్మానం ఆమోదానికి అవకాశం లేనట్టే
- 14 రోజుల ముందుగా నోటీసు ఇస్తేనే ఛాన్స్
- మరో 8 రోజుల్లోనే ముగిసిపోనున్న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు

# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం



రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై కాం(గెస్ సారథ్యంలోని ఇండియా కూటమి ఎంపీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ధన్‌ఖడ్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తూ మొత్తం 71 మంది ఎంపీల సంతకాలతో నోటీసు ఇచ్చినట్టు కూటమి వర్గాలు తెలిపాయి. అయితే సాంకేతికంగా ప్రస్తుత సమావేశాల్లో ఈ తీర్మానానికి ఆమోదం లభించే అవకాశం లేదు. ఎందుకంటే 14 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు మరో 8 రోజుల్లోనే ముగియనుండడంతో ఆమోదం పొందేందుకే అవకాశం లేదు.

రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఎగువ సభలో చైర్మన్ వ్యవహరిస్తున్న తీరు ఏకపక్షంగా ఉంటోందని ఎంపీలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.

ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి.

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాం(గెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు. కాగా తృణమూల్ కాం(గెస్ పార్టీ, సమాజ్ వాదీ పార్టీలతో పాటు ఇండియా కూటమిలోని అన్ని పార్టీల ఎంపీలు సంతకాలు చేసినట్టు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నిజానికి తృణమూల్ కాం(గెస్, సమాజ్ వాదీ పార్టీలు... అదానీ వ్యవహారంలో కాం(గెస్, ఇతర ఎంపీలతో పాటు పాల్గొనలేదు. పార్లమెంటు ఆవరణలో చేపట్టిన నిరసనల్లో పాల్గొనడం లేదు. అయినప్పటికీ రాజ్యసభ సభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన నోటీసుల విషయంలో కలిసి రావడం గమనార్హం.

# కేబినేట్ భేటి ముందుకు జమిలి ఎన్నికల బిల్లు



¶ · · ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశం కానుంది. ఈ సందర్భంగా ఈ సమావేశం ముందుకు జమిలి ఎన్నికల బిల్లు రానుంది. అయితే జమిలి ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం రానున్న సాధారణ ఎన్నికలు.. జమిలిగానే జరపాలని ప్రధాని మోదీ వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి ఎన్నికలపై ఇప్పటికే ప్రధాని మోదీ కార్యచరణ ప్రారంభించారని ఎన్డీఏలోని కీలక భాగస్వామి, టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఒకే దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించిన ముసాయిదా బిల్లును కేంద్ర న్యాయ శాఖ రూపకల్పన చేసే పనిలో నిమగ్నమైందని తెలుస్తుంది. ఇక ఈ బిల్లు బుధవారం జరిగే కేంద్ర కేబినెట్ సమావేశం ముందుకు వస్తుందని భావిస్తున్నారు. అలా కాకుంటే.. వచ్చే బుధవారం కేబినెట్ సమావేశానికి ముందు సంబంధిత ముసాయిదా బిల్లు వస్తుందని ఉన్నతాధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం పార్లమెంటు ముందుకు ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు రానుంది. మరోవైపు ఒకే దేశం ఒకే ఎన్నికకు మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఇచ్చిన నివేదికకు గతంలోనే కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసిన విషయం విధితమే. కోవింద్ అందించిన నివేదిక ఆధారంగా.. అందుకు సంబంధించిన బిల్లు రూపొందుతోంది. ఇంకోవైపు.. ఈ జమిలి బిల్లుపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్నారు. ఈ బిల్లుకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని బీజేపీ అగ్రనాయకత్వం అంచనా వేస్తోంది. అయితే పార్లమెంటులో రాజ్యాంగ సవరణలకు కూటమికి అవసరమైన సంఖ్యా బలం లేదు. అయినా ఈ బిల్లు ఆమోదించుకోనేందుకు ముందుకెళ్లాలని మోదీ భావిస్తున్నారు. ఇక ఈ జమిలి ఎన్నికలకు మొత్తం 47 పార్టీల్లో 32 పార్టీలు జై కొట్టిన సంగతి తెలిసిందే. అంటే 13 రాజకీయ పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించాయి.

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు సార్వత్రిక ఎన్నికలు ఒకే సారి నిర్వహించాలని.. అందుకోసం ఒకే దేశం.. ఒకే ఎన్నికను తీసుకు రావాలని బీజేపీ చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆ క్రమంలో భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కొన్ని నెలల పాటు చర్చలు, సూచనలు, సలహాలు తీసుకుని ఒక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీనికి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ నేపథ్యంలోనే ఈ జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి.. ఆమోదం కల్పించాలని మోదీ సర్కార్ యోచిస్తోంది.

ఇక 2027లో దేశంలో అన్ని రాష్ట్రాల అసెంబ్లీలతోపాటు లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ వేగంగా పావులు కదుపుతోంది. జమిలి ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే బిల్లు రూపొందినట్లు బీజేపీ వర్గాల పేర్కొంటున్నాయి. ఈ బిల్లును ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్ట అవకాశం ఉందని సమాచారం. ఆ తర్వాత ఈ జమిలి ఎన్నికల బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేసే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ సమావేశాల్లో వీలు కాని పక్షంలో వచ్చే సమావేశాల్లో అయినా.. దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని బీజేపీ వర్గాల స్పష్టం చేస్తున్నాయి.

## ఆటోడ్రైవర్లకు రూ.10 లక్షల బీమా, పిల్లల పెళ్లిళ్లకు లక్ష సాయం



**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోని ఆటో డ్రైవర్లపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వరాల జల్లులు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆటోవాలాలకు 5 కీలక హామీలిచ్చారు. ఆటోవాలాలకు రూ.10 లక్షల బీమా, పిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం అందిస్తామని వాగ్దానం చేశారు. ఆటో డ్రైవర్ నవ్‌నీత్ ఇంట్లో కేజ్రీవాల్, ఆయన భార్య సునీత మంగళవారంనాడు లంచ్ తీసుకున్నారు. "నిన్న మా ఇంట్లో ఆటోడ్రైవర్లతో సమావేశమయ్యాను. ఈరోజు నవ్‌నీత్ (ఆటోడ్రైవర్) ఇంటికి మధ్యాహ్నం భోజనం కోసం వచ్చాను. ఆటోడ్రైవర్లకు ఐదు హామీలు ఇస్తున్నాను. 2025 ఫిబ్రవరిలో మేము మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. ఇచ్చిన 5 హామీలను ఆ వెంటనే అమలు చేస్తాం. ఆటోడ్రైవర్ కుమార్తెల పెళ్లిళ్లకు లక్ష రూపాయలు సాయం అందిస్తాం. దీపావళి, హోలి పండుగలకు యూనిఫాం కోసం రూ.2,500 చొప్పున ఇస్తాం. రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తాం. ఆటోడ్రైవర్ల పిల్లలకు ఫ్రీ కోచింగ్ సదుపాయం కల్పిస్తాం. అని కేజ్రీవాల్ ఈ సందర్భంగా ప్రకటించారు.

ఫిబ్రవరిలో ఎన్నికలు

కాగా, 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి 2025 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఆప్‌తో పాటు ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ ఎన్నికల బరిలో ఉన్నాయి. 2020లో 70 స్థానాలకు గాను 62 సీట్లు ఆప్ గెలుచుకుంది. వరుసగా మూడోసారి కూడా అధికారంలోకి వస్తామనే ధీమాతో ఉంది.

# మమతకు మద్దతు తెలిపిన మాజీ సీఎం



**పాట్నా :** ఇండియా కూటమి అధ్యక్ష బాధ్యతలు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి అప్పగించాలని ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ అభిప్రాయపడ్డారు. అందుకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. మమతకు తాము మద్దతు ఇస్తామని ఆయన మంగళవారం పాట్నాలో వెల్లడించారు. మమతాకు ఇండియా కూటమి బాధ్యతలు అప్పగిస్తే.. 2025లో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని లాలూ ప్రసాద్ యాదవ్ జోస్యం చెప్పారు. మరోవైపు ఇండియా కూటమి అధ్యక్ష బాధ్యతలు సీఎం మమతా బెనర్జీకి అప్పగించాలని ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో డిమాండ్ వినిపిస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీని పలుమార్లు మమతా బెనర్జీ ఓడించారని.. అలాంటి వేళ ఇండియా కూటమి బాధ్యతలు ఆమెకు అప్పగించడం సముచితమని ఎంపీ కీర్తి ఆజాద్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విధితమే. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. దీనిపై సర్వత్ర చర్చ ప్రారంభమైంది. ఇక సీఎం మమతా బెనర్జీ చేసిన తాజా ప్రకటనపై కూటమిలోని భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమ స్పందన వస్తుంది. అయితే ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. దీనిని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందంటూ మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఇక ప్రతిపక్ష కూటమిలోని పలు పార్టీల నేతలు ఆమె నాయకత్వం వహించేందుకు సుముఖత వ్యక్తం చేసిన విషయం విధితమే. ఇండియా కూటమికి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ సారథ్యం వహిస్తుంది. అయితే కాంగ్రెస్ పార్టీ సరైన సత్తా చాటకుంటే.. తానేం చేయలేనని.. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు మమతా బెనర్జీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. పశ్చిమ బెంగాల్లో వరుసగా మూడు సార్లు అధికారం చేపట్టినప్పటికీ.. తృణమూల్ కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోయాయని గుర్తు చేసింది. బెంగాల్ పొరుగున్న రాష్ట్రాల్లో పార్టీని విస్తరించలేని వారు.. జాతీయ స్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరంటూ సీఎం మమతా బెనర్జీకి కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

ఇంతకీ మమతా బెనర్జీ ఏమన్నారంటే..?

తాను ఇండియా కూటమిని ఏర్పాటు చేశానన్నారు. ప్రస్తుతం దానిని నిర్వహించడం ముందు ముందున్న వారిపై ఉంది. వారు ప్రదర్శనను నిర్వహించ లేకపోతే, నేను ఏమి చేయగలను? అని ప్రశ్నించారు. అందరినీ వెంట తీసుకెళ్లాలని తాను చెప్తానన్నారు. అవకాశం దొరికితే దాని సజావుగా సాగేలా చూస్తానని మమత బెనర్జీ స్పష్టం చేశారు. అయితే తాను పశ్చిమ బెంగాల్ నుంచి బయటకు వెళ్లడం ఇష్టం లేదని కుండబద్దలు కొట్టారు. కానీ తాను ఇక్కడ నుండి అమలు చేయగలనంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించిన విషయం విధితమే. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీ సత్తా చాటింది. కానీ జార?ండ్ లో మాత్రం ఇండియా కూటమికి చెందిన జార?ండ్ ముక్తి మోర్చ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో ఆ పార్టీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## జామా మసీదు అక్రమ కట్టడంపై బుల్డోజర్ యాక్షన్



ఫతేపూర్: యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మరోసారి బుల్డోజర్ యాక్షన్‌కు దిగింది. ఫతేపూర్ జిల్లాలోని నూర్ జామా మసీదు విస్తరణలో భాగంగా నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు మంగళవారంనాడు కూల్చివేశారు. డ్రైనేజీ నిర్మాణానికి అడ్డంకిగా అక్రమ నిర్మాణం జరిగినందున మసీదులోని కొంతభాగాన్ని కూల్చేసినట్టు అధికారులు తెలిపారు. రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ మసీదు కమిటీ నుంచి స్పందన లేదని, మసీదు విస్తరణ పేరుతో గత మూడేళ్లగా ఈ అక్రమ కట్టడాలను నిర్మించారని జిల్లా అధికారి ఒకరు తెలిపారు. జామా మసీదులోని ఆక్రమిత నిర్మాణాల కూల్చివేత సందర్భంగా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. అదనపు జిల్లా మెజిస్ట్రేట్ అవినాష్ త్రిపాఠి, ఎస్ఎస్‌పీ విజయశంకర్ మిస్రా సహా పలువురు సీనియర్ అధికారుల సమక్షంలో కూల్చివేతలు చేపట్టారు. ముందస్తు చర్యగా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. కాగా, పీడబ్ల్యూడీ శాఖ సర్వే జరిపి, అక్రమ నిర్మాణాలు చేపట్టిన యజమానులందరికీ నోటీసులు ఇచ్చిందని, ఆక్రమణలకు సంబంధించి సెప్టెంబర్ 24న మసీదు కమిటీకి కూడా నోటీసులు జారీ అయ్యాయని పోలీసులు తెలిపారు. మసీదు కమిటీతో సహా 133 భవనాలు, రోడ్డుపై నున్న దుకాణాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. మసీదు కమిటీ నెలరోజులు గడువు అడిగిందని, అది కూడా ముగియడంతో అధికారులు ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టారని చెప్పారు. జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి అదుపులో ఉన్నట్టు తెలిపారు.

**మసీదు కమిటీ అభ్యంతరం**

కాగా, మసీదులోని కొంత భాగాన్ని కూల్చివేయడం ద్వారా అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను పోలీసులు ఉల్లంఘించారని నూర్ జామా మసీదు కమిటీ పేర్కొంది. మసీదు కమిటీ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసిందని, డిసెంబర్ 13న పిటిషన్ విచారణకు రానుందని చెప్పారు. అయితే దీనికి ముందే ప్రార్థనా మందిరంలోని కొంత భాగం కూల్చివేయడం కోర్టు ఆదేశాల ఉల్లంఘన కిందకే వస్తుందని మసీదు కమిటీ సెక్రటరీ సైయద్ నూరి తెలిపారు.

## కంటెయినర్‌ను ఢీకొట్టిన పికప్ వ్యాన్.. ఏడుగురు దుర్మరణం



యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హత్రాస్ జిల్లా లో ఓ కుటుంబం వెళ్తున్న పికప్ వ్యాన్‌ను భారీ కంటెయినర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ కుటుంబానికి చెందిన ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. వారిలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించారు. కాగా ఘటనపై యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఉత్తరాదిపై చలి పంజా..



దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యాణా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలుచోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో 19.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అహ్మదాబాద్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

## ఎస్ఎం కృష్ణ మృతిపట్ల మూడు రోజులపాటు సంతాప దినాలు ప్రకటించిన కర్ణాటక ప్రభుత్వం



కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూశారు. గతకొంత కాలంగా వృద్ధాప్యం రీత్యా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున బెంగళూరు సదాశివనగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలో మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించింది డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 12 వరకూ ఎలాంటి కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించడం లేదని తెలిపింది. ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. దీంతో ప్రస్తుతం బెళగావిలో నిర్వహిస్తున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాలను గురువారానికి వాయిదా వేశారు. మరోవైపు ఎస్ఎం కృష్ణ భౌతికకాయానికి పలువురు ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు.

# ఇక ఇంటి నుంచి పౌరసేవలు

-మొదటిపేజీ తరువాయి

ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# ఆ ఆరుగురి ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి ఉన్న ఆరు బెర్తుల కోసం ఉమ్మడి జిల్లాల వారీగా ప్రాతినిధ్యం లేని జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని క్యాబినేట్ కూర్పు చేయాలని భావించారు. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణకు బ్రేక్ పడడానికి ఒకే ఒక అంశం అడ్డంకిగా మారిందంటూ కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ పెద్దలు కొందరికి కమిట్‌మెంట్ ఇచ్చారు. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బాధ్యతలు ఇవ్వడంతో పాటు గెలిపించుకొని వస్తే.. మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తామనే హామీ ఇచ్చినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ హామీని నిలబెట్టుకోవాలని రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్నారు. కానీ ఈ హామీ నెరవేర్చాలంటే కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ నుంచి ఇప్పటికే ఇద్దరు సీనియర్ నేతలు మంత్రివర్గంలో ఉన్నారు. జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు కావడం.. మళ్లీ రాజగోపాల్ రెడ్డికి ఇస్తే సామాజిక సమతూకం దెబ్బతినే ప్రమాదం ఉందని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ముగ్గురు రెడ్లు కావడం అందులోనూ కోమటిరెడ్డి ఫ్యామిలీ నుంచి ఇద్దరికి ఇచ్చినట్లవుతోంది. దీని వల్ల పొలిటికల్‌గా విమర్శలు ఎదుర్కొవాల్సి వస్తుందనే ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నారట. అంతేకాదు అదే జిల్లా నుంచి ఇతర సామాజికవర్గాలైన బీర్ల ఐలయ్య, బాలు నాయక్ పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ కూర్పును ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంలో క్లారిటీ రావడం లేదట. మరోవైపు రాజగోపాల్ రెడ్డి నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. హామీ ఇచ్చినప్పుడు ఈ సమీకరణాలు తెల్వదా అని ప్రశ్నిస్తున్నట్లు టాక్. దీంతో పార్టీ పెద్దలు డైలమాలో పడుతున్నారు. ఈ ఒక్క రీజన్ వల్లే మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతున్నట్లు పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి వాళ్లలో ఆశలు చిగురిస్తుంటాయ్. ఆయన హస్తినా నుంచి వచ్చాక గుడ్ న్యూస్ ఏం లేదని తెలిసి.. సల్లబడిపోతారు. ఇట్ల పది సార్లు ఎదురుచూసి..ఎప్పుడైతే అప్పుడే అని అనుకుంటున్నారు. జరిగితే మాత్రం బెర్త్ దక్కేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారట. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదన్న చర్చ జరుగుతోంది. అనుకూలంగా ఉన్న వర్గాల ద్వారా ఢిల్లీ పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్ లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఈ సారి ఎలాగైనా తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట. మొత్తానికి నల్లగొండ పాలిటిక్స్ కారణంగా మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది. ఈ విషయంలో పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని బుజ్జగిస్తారా.. లేదా క్యాబినేట్‌టోకి తీసుకుంటారా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. మంత్రివర్గ విస్తరణకు ఎప్పుడు ముహూర్తం తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు

# అవినీతిపై పోరులో వరంగల్ యువకుడు



**వరంగల్ :** సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు వరంగల్ కు చెందిన ఓ యువకుడు దాదాపు పది సంవత్సరాల నుంచి ఒంటరి పోరు చేస్తున్నాడు. 'జ్వాలా' అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ఆధ్వర్యంలో లంచాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా ఇప్పుడు లంచాలతోనే ఎక్కువ పని! కొందరు ఆఫీసర్లు సంతకం పెట్టాలన్నా.. మన ఫైల్ ముందుకు కదలాలన్నా చేతులు తడపక తప్పని పరిస్థితి. ఇటీవల అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతున్న అధికారుల ఉదంతాలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తుండగా.. సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు వరంగల్ కు చెందిన ఓ యువకుడు దాదాపు పది సంవత్సరాల నుంచి ఒంటరి పోరు చేస్తున్నాడు. 'జ్వాలా' అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ఆధ్వర్యంలో లంచాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో కలిసి ఏటా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు నిజాయితీగా విధులు నిర్వర్తించే అధికారులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్కో సంవత్సరం ఒక్కో విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవినీతి నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాడు. వరంగల్ జిల్లా ఆరెపల్లి గ్రామానికి చెందిన సుంకరి ప్రశాంత్.. పీజీ వరకు చదివాడు. వ్యక్తిగతం సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగిన ఆయన.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచగొండితనాన్ని కొన్ని సందర్భాల్లో స్వయంగా ఎదుర్కొన్నాడు. ఆ తరువాత అవినీతిపై పోరు నడిపించడానికి నిర్ణయించుకుని, 'జ్వాలా' పేరున అవినీతి వ్యతిరేక స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. తన స్నేహితులు, సన్నిహితులతో కలిసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న నిర్వహించే అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని వినూత్న రీతిలో నిర్వహిస్తున్నాడు. ముందుగా హనుమకొండ వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఎన్సీసీ క్యాడెట్ల సహాయంతో ర్యాలీ నిర్వహించడంతో పాటు అవినీతికి వ్యతిరేకంగా ప్లకార్డులు కూడా ప్రదర్శిస్తుంటాడు. అవినీతిపై యుద్ధం చేస్తున్న సుంకరి ప్రశాంత్.. ఇదివరకు అవినీతికి పాల్పడిన అధికారులను పట్టించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాగా అవినీతికి పాల్పడుతున్న అధికారుల్లో పరివర్తన రావడంతో పాటు లంచగొండి తనాన్ని నిర్మూలించేందుకు జనాల్లో అవగాహన తీసుకొచ్చేందుకు ప్రశాంత్ ఏటా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. మూడేళ్ల కిందట అవినీతికి పాల్పడుతున్న అధికారుల వేషం వేయించి గాడిదలతో ఊరేగింపు నిర్వహించాడు. ఆ తరువాత లంచం తీసుకోకుండా, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న అధికారులను వరంగల్ కు రప్పించి, వారిని గుర్రాలపై ఊరేగించి సన్మానించాడు. ఎన్పీడీసీఎల్ లో ఏడీఈ గా పని చేస్తున్న పొడేటి అశోక్ తాను లంచం తీసుకోకుండా సేవలందిస్తుండటం, తన ఆఫీస్ లో కూడా లంచం ఇవ్వొద్దు అంటూ బోర్డులు ఏర్పాటు చేసుకుని మరీ విధులు నిర్వర్తిస్తుండటంతో ఆయనను పిలిపించి సన్మాన కార్యక్రమాలు నిర్వహించాడు. అంతేగాకుండా గతంలో సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో ఏఆర్ఐగా పని చేసిన సీహెచ్.నరసయ్య కూడా పైసా లంచం తీసుకోకుండా పనులు చేస్తుండటంతో విషయం తెలుసుకున్న ప్రశాంత్.. ఆయనను కూడా సన్మానించాడు. ఏటా మాదిరిగానే ఈసారి కూడా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రశాంత్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించాడు. నీతి నిజాయితీ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంటే.. అవినీతి, అక్రమాలు బాడీ బిల్డర్ గా రోజురోజుకు ముదిరిపోతున్నాయనే డిఫరెంట్ కాన్సెప్ట్ తో వేయిస్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించాడు. ఇందుకు ఒక వ్యక్తికి నీతి, నిజాయితీ అనే పేరు పెట్టి, అంబులెన్స్ లో వెంటిలేటర్ పై చికిత్స అందిస్తూ.. అవినీతి, అక్రమాలను సూచించే బాడీ బిల్డర్లతో నగరంలో ర్యాలీ నిర్వహించాడు. వినూత్నంగా ర్యాలీ నిర్వహించడంతో వాహనదారులు, రాకపోకలు సాగించే ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జ్వాలా అవినీతి వ్యతిరేక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో అవినీతి రాజ్యం ఏలుతోందన్నారు. నీతి, నిజాయితీ వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతుంటే అవినీతి బాడీ బిల్డర్ గా స్ట్రాంగ్ అవుతోందన్నారు. అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ప్రభుత్వం ఫాస్ట్ కోర్టులు ఏర్పాటు చేయాలని, లంచగొండులపై కఠిన చర్యలు తీసుకుంటేనే అవినీతి నిర్మూలన సాధ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు అవినీతి, లంచగొండి తనానికి పాల్పడబోమంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రమాణాలు చేయాలని, ఏసీబీ ట్రాప్ అయిన అధికారులను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. డయల్ 100 మాదిరిగానే డయల్ 1064 ద్వారా కూడా క్విక్ యాక్షన్ ఉండేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని, మారుతున్న టెక్నాలజీ ఆధారంగా అవినీతి అధికారులపై నిఘా పెట్టి, దోషులను శిక్షించాలని కోరారు. దాదాపు పదేళ్లుగా ప్రశాంత్.. అవినీతిపై ఒంటరి పోరు చేస్తుండగా.. ఆయన ప్రయత్నాలతో కొందరిలోనైనా మార్పు వస్తుందేమో చూద్దాం.

## తెలంగాణలో ఐదు రోజులపాటు రాష్ట్రపతి పర్యటన

-మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చెయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుభీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండిపడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మబలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్యవాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

## 'ప్రజావాణి' కార్యక్రమాన్ని కొనసాగిస్తాం

-మొదటిపేజీ తరువాయి

తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజల కోసమే ఉన్నామనే భావనను వారిలో అధికారులు కల్పించాలని సూచించారు. రాజ్యాంగ పీఠికలోని లక్ష్యాలను ప్రజలకు అందించాలని ప్రయత్నిస్తున్నామన్నారు.

## కబేళాలకు తరలిపోతున్న రాజన్న కోడెలు

**కరీంనగర్ :** వేములవాడ రాజన్న కోడెలకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాజన్న కోడెలను కబేళాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆగస్టు 12న 60 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. దీంతో మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసుతో తెచ్చిన 60 కోడెల్లో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగిలిన వాటి గురించి ఆరాతీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు గోశాల నిర్వాహకుడు వీటి రాజన్న కోడెల గురించి పొంతన లేని సమాధానాలు చెప్పడం అనుమానాలను పెంచుతోంది. గోశాల ముసుగులో గోవులను కబేళాలకు తరలిస్తున్నట్టు అతనిపై ఆరోపణలు వస్తున్నాయి. గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబుకు వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 60 కోడెలను ఇచ్చారు. కానీ.. అతను చెప్పిన గోశాలలో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగతా గోవులను విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన గతేడాది ఫిబ్రవరి 1న తమ కుటుంబ సభ్యుల పేరుతో రాజేశ్వర సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలుస్తోంది. గీసుకొండ మండలం గట్టుకిందిపల్లెలో డీబీఎం-38 సబ్ కెనాల్ పక్కన నాలుగు నెలల కిందట చిన్నపాక వేశారు. అందులోనే చిన్న గోశాల ఏర్పాటు చేశారు. ? తర్వాత వేములవాడ ఆలయం నుంచి 60 కోడెలను తీసుకొచ్చారు. అందులో 49 కోడెలను అమ్ముకున్నారని.. విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారువరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో.. మంద స్వామి, రాంబాబు కలిసి ఐదేళ్ల కిందట హనుమాన్ గోశాలను నిర్వహించారు. పలు ఆలయాల నుంచి గోవులను తీసుకొచ్చి సంరక్షణ పేరిట వీరు కబేళాలకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబేళాలకు అమ్ముతుండగా తాము అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో.. హనుమాన్ గోశాలను మూసివేశారు. మళ్లీ కొత్తగా గట్టుకిందిపల్లెలో గోశాల ఏర్పాటు చేసి.. దీని ద్వారా దందా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. తాను వేములవాడ నుంచి 60 కోడెలను తీసుకొచ్చింది వాస్తవమేనని గోశాల నిర్వాహకుడు రాంబాబు చెబుతున్నారు. కానీ.. ప్రస్తుతం తన వద్ద 11 ఉన్నాయని అంటున్నారు. తాను తీసుకొచ్చిన వాటిల్లో 26 కోడెలను తిరిగి వేములవాడలోని గోశాలలో అప్పగించానని చెబుతున్నారు. మిగతా వాటిల్లో కొన్ని చనిపోగా.. మరికొన్ని తీసుకొస్తుండగానే పారిపోయినట్లు వింత సమాధానాలు చెప్పారు. ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో.. పోలీసులు దృష్టి సారించారు. 49 కోడెలను అమ్మేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్నామని, రాంబాబు ఒక్కరికే 60 కోడెలను ఎలా ఇచ్చారనే విషయమై వేములవాడ ఈవోకు లెటర్ రాశామని పోలీసులు చెబుతున్నారు. ఈవో నుంచి రిప్లై వచ్చాక.. దాన్నిబట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యవహారంలో మంత్రి సురేఖ సిఫారసు లెటర్ కీలకంగా మారింది. మంత్రి రాంబాబుకు లెటర్ ఎందుకు ఇచ్చారనే చర్చ జరుగుతోంది.

## చపాట మిర్చికి అరుదైన గుర్తింపు



**వరంగల్ :** వరంగల్ చపాట మిర్చి.. దేశంలో ఇది ఎంతో ఫేమస్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పంట ఎక్కువగా పండిస్తారు. తాజాగా.. వరంగల్ చపాట మిర్చికి అరుదైన గుర్తింపు లభించనుంది. దీనిపై వరంగల్ జిల్లా రైతులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకమైన చపాట మిర్చికి.. జియోగ్రాఫికల్ ఇండెక్స్ లభించనుంది. వచ్చే ఏప్రిల్‌లో లభించనున్నట్టు అధికారులు చెబుతున్నారు. జియోగ్రాఫికల్ ఇండెక్స్ కోసం రెండేళ్ల కిందట చెన్నైలోని జియోగ్రాఫికల్ ఇండికేషన్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేశారు. తాజాగా ఇండియన్ పేటెంట్ కార్యాలయం దీనికి ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని జేవీఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం సైంటిస్ట్ భాస్కర్ వెల్లడించారు. చపాట మిర్చి విత్తన సేకరణ, సాగు విధానం, పంట లభ్యత, మార్కెటింగ్‌పై వివరాలను.. జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ జర్నల్ ప్రచురించినట్లు భాస్కర్ వివరించారు. వచ్చే ఏడాది మార్చి వరకు దీనిపై అభ్యంతరాలు స్వీకరించనున్నారు. వాటిని పరిశీలించాక ఏప్రిల్‌లో భౌగోళిక గుర్తింపు ఇవ్వనున్నారు. దీనిపై వరంగల్ జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యమకారులతో పెట్టుకోవద్దు

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్**

**హైదరాబాద్ :** ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ (మంగళవారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని పెట్టుకున్నారని మండిపడ్డారు. హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి ప్రజలకు వద్దని అన్నారు. బీద తెలంగాణ తల్లిని పెట్టామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. తెలంగాణ ఆడబిడ్డలు ధనవంతులు కావద్దా అని ప్రశ్నించారు. ఉద్యమకారులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని చెప్పారు. ఉద్యమ కారులతో పెట్టుకోవద్దని కవిత అన్నారు.



**విగ్రహంలో ఏం ప్రత్యేకత..**

"ఉద్యమ కాలంలో టీజీ అని ఉంది కాబట్టి రాష్ట్రానికి టీజీ అని పేరు పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమ కాలం నుంచి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు మార్చారు. తెలంగాణ ఉద్యమంలో అందరూ కలిసి ఉద్యమకాలం నాటి విగ్రహాన్ని పెట్టుకున్నారు. రేవంత్‌రెడ్డి పెట్టిన విగ్రహంలో ఏం ప్రత్యేకత ఉంది. జొన్నలు, మక్కలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పండవా. తెలంగాణలో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. బతుకమ్మకు కాంగ్రెస్ హస్తం గుర్తు పెట్టి ఇదే తెలంగాణ తల్లి అంటున్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు నజరానా ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళలకు విగ్రహాలు పెట్టి పురుషులకు వరాలు ఇస్తున్నారు. బెల్లి లలిత, మల్లు స్వరాజ్యం ఇతర తెలంగాణ మహిళా మణులకు గుర్తింపు ఏది. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి తెలంగాణ జాతరలు, ఆడబిడ్డల పేర్లు తీయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టుకోవాలని ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. ఉద్యమకాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు కోరుకున్నారు. ప్రభుత్వం ప్రజలను భయపెట్టడం సరికాదు" అని కవిత పేర్కొన్నారు.

**ఆశా వర్కర్లపై దాడిని ఖండించిన ఎమ్మెల్సీ కవిత**

ఆశా వర్కర్లపై జరిగిన దాడిని ఎమ్మెల్సీ కవిత ఖండించారు. "నిన్న ఆశా వర్కర్ల మీదా రేవంత్ ప్రభుత్వం దాష్టికం చేసింది. 100 రోజుల్లో ఆశా వర్కర్లకు గౌరవ వేతనం రూ.18 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఏడాది అవుతున్న ఆశా వర్కర్లకు గౌరవ వేతనం పెంచలేదు. మా హయాంలో ఆశా వర్కర్లను కేసీఆర్ ఇంటికీ పిలిపించి భోజనం పెట్టీ వారికి గౌరవ వేతనం ఇచ్చి గౌరవించుకున్నాం. నిన్న ఆశా వర్కర్లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

# హుస్నాబాద్ మినీ స్టేడియంలో సిఎం కప్ -2024 ప్రారంభోత్సవ కార్యక్రమం





**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ :** సిఎం కప్ లో భాగంగా కబడ్డీ వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ మున్సిపాలిటీ వివస్ పోతారం కబడ్డీ మ్యాచ్ తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంఈవో ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ సిఎం కప్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు గెలుపును నిలుపుకోవాలి. ఓడిపోయినా వారు గెలవడానికి ప్రయత్నం చేయాలి కబడ్డీ, వాలీబాల్ లో గెలిచిన వారికి శుభాకాంక్షలు చదువుతో పాటు మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడల్లో భాగస్వామ్యం కావాల్సిందే. మనం శ్రమపడాలి చదువుతో పాటు మానసిక దృఢత్వాన్ని సాధించాలంటే మీకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొస్తుంది. అందులో హుస్నాబాద్ నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు చేరాలి..అందుకు పిఈటి లు కృషి చేయాలి నేను సౌత్ కొరియా పోయినప్పుడు అక్కడ స్పోర్ట్స్ యూనివర్సిటీ చూసిన అది చిన్న దేశమే అయినా ఒలంపిక్స్ లో 32 పథకాలు వచ్చాయి. భవిష్యత్ లో మన వాళ్ళు ఒలంపిక్స్ లో రాణించాలంటే ముందు స్టేట్ నేషనల్, ఎసియన్ గేమ్స్ ఆడాలి. అక్కడ గెలవాలి జాతీయ స్థాయిలో ఆడిన వారికి లక్ష రూపాయల బహుమానం అందిస్తా పిల్లలందరికీ విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం గా ఉండలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందుకు కృషి చేయాలి

# ధాన్యం కొనుగోలు రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

**సన్న రకం పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద 38 కోట్ల 84 లక్షలు జమ**

**కొనిజర్లలోని ఐ.కె.పి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం :** ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొణిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు, తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 19 వేల మంది రైతుల నుంచి లక్షా 19 వేల 952 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, లక్షా 18 వేల 220 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని అన్నారు. జిల్లాలో మొత్తం 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొరకు గోడౌన్ స్థలం అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర క్రింద మొత్తం 278 కోట్ల 29 లక్షలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి 181 కోట్లు 83 లక్షలు చెల్లించడం జరిగిందని అన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. సన్న రకం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఖమ్మం జిల్లాలో సన్న రకం వడ్లు పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద ఇప్పటి వరకు 38 కోట్ల 84 లక్షలు జమ చేశామని అదనపు కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి వివరాలు రికార్డులో నమోదు చేస్తూ పకడ్బందీగా నిర్వహణ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# జీపీ పోలింగ్ కేంద్రాలపై సమీక్ష

**సిద్దిపేట :** గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల పై ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల లో సమావేశం నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని 491 గ్రామ పంచాయతీలలోని వార్డులలో 4350 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తూ పోలింగ్ కేంద్రాల జాబితాను గ్రామ పంచాయతీలలో ప్రధర్శించడం జరిగిందని అన్నారు. జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు గానే ఈ నెల 12 వతేదీన గురువారం మండల కేంద్రాలలో ఎంపిడిఓ లు మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తారని ఓటర్ల సౌకర్యం కోసం గ్రామపంచాయతీ వార్డులలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేస్తే అవుసరమైన మార్పులు, చేర్పులు చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జెడ్పి సిఇఓ రమేష్, డిఎల్పిఓ మల్లికార్జున్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ ఇమాముద్దీన్, గియాశుద్దీన్, బిఆర్ఎస్ మోహన్ లాల్, బీజేపీ విభీషన్ రెడ్డి, బిఎస్పీ వెంకట్, తిరుపతి, రాజు, ఏఐఎంఐఎం ఎండి మునీర్, సిపీఐ రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ సతీష్ కుమార్, పున్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నైపుణ్యాల వెలికితీతకు క్రీడలు దోహదం



**వాస్తవ నేస్తం,భీంపూర్:** యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు క్రీడా పోటీలు దోహదం చేస్తాయని ప్రత్యేకాధికారి కిషన్ అన్నారు. మండల కేంద్రంలోని అందర్ బంద్ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలను తహసిల్దార్ నలంద ప్రియ, ఎంపిడివో గోపాలకృష్ణ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. మండల స్థాయి విజేతల వివరాలను ఎంఈవో శ్యాంసుందర్ ప్రకటించారు. కబడ్డీ,ఖోఖో,వలీబాల్,ఆటలలో గెలిచిన బాలుర,బాలికల జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక,మానసిక ఉత్సాహం కలుగుతుందని అన్నారు.,ప్రతిభ కనబరిచిన టీమ్ లకు జిల్లా,రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయని,మండలంలోని క్రీడాకారులు అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేవ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అడ్డు కోవాలి

**హ్యూమన్ రైట్స్ సొసైటీ సదస్సులో వక్తలు .**

**హైదరాబాద్ :** బంగ్లాదేశ్లో హిందువులపై గత ఆగస్టు నెలనుంచి ఇప్పటి వరకు నాలుగు సార్లు దాడులు జరిగాయాని హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య అన్నారు. భారీయులపై జరుగుతున్న దాడులపై ప్రధానిమోదీ అమెరికాతోపాటు ఇతర దేశాలతో మాట్లాడి దానికి పరిష్కారం చూపాలన్నారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 'ఇంటరాక్షన్ ఆఫ్ ఎమినెంట్ ఆన్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్' అ.నే అంశంపై హోటల్ టూరిజం ప్లాజాలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి సుప్రీంకోర్టు న్యాయవాది సోషల్ యాక్టివిస్ట్ మౌనికా అరోరాతోపాటు పలువురు మాజీ ఐఏఎస్, ఐపీస్ అధికారులు హాజరై మాట్లాడారు. న్యాయవాది మౌనికా అరోరా మాట్లాడుతూ హిందులపై జరుగుతున్న దాడులపై హిందువులంతా గళం విప్పాలన్నారు. ఈ దాడులను అడ్డు కోవడానికి భారత్ చొరవ చూపాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.సదస్సులో పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు

## సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతం కొలువుదిరనున్న తిరుపతి వెంకటేశుడు

**సిద్దిపేట :** సిద్దిపేట లో టిటిడి వెంకన్న ఆలయం తిరుపతి వెళ్లిన హరీష్ రావు టి టి డి చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే టిటిడి పాలకమండలి సమావేశం లో ఆమోదించాలని టీటిడి చైర్మన్ కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ ఇంజనీర్ మరియు, సంబందిత అధికారులను ఆదేశించిన చైర్మన్ బిఆర్ నాయుడు, కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సిద్దిపేట లో కొలువు దిరనుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంగళవారం నాడు తిరుపతి వెళ్లిన హరీష్ రావు నూతనంగా ఏర్పాటు అయినా బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు కలసారు సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతం లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణం కొరకు సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతం లో 5ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని చెప్పారు. గతం లోనే టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, స్థపతి పర్యటించి ఆలయ నిర్మాణానికి అవసరం అయిన స్థలాన్ని పరిశీలించారు. దానికి అనుగుణంగా ఆలయ నిర్మాణ నమునా, డిజైన్స్ ను రూపొందించారని చైర్మన్ వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి అంటే ప్రజలు ఇష్ట దైవంగా. ఇలావేల్పు గా కొలుస్తారని అలాంటి ఆలయం సిద్దిపేట నిర్మించడం గొప్ప అదృష్టమని అన్నారు. కావున వచ్చే బోర్డు మీటింగ్ లో సిద్దిపేట లో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం కు ఆమోదం తెలిపి, మిరే ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపన కు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరారు. అందుకు చైర్మన్ బి ఆర్ నాయుడు సానుకూలంగా స్పందించి వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

## ఈనెల 14న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి, అనురాధ**

**సిద్దిపేట:** రాజీమార్గం రాజమార్గంసమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ 14-12-2024 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**కరీంనగర్ :** మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ ఆదర్శ ఆవాస మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ. ప్రతి మనిషికి రాజ్యాంగము హక్కులను ప్రసాదించిందని ఇలాంటి హక్కులను కాపాడుకోవడానికి చట్టాలు చేయబడ్డాయని కావున ప్రతి విద్యార్థి తన యొక్క హక్కులను కాపాడుకోవడం కోసం చట్టాలపై అవగాహన పెంచుకోవలసిన బాధ్యత ఉందని తెలిపారు,కష్టపడి చదువుకొని వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com